ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.08.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధిలో భాగంగా 20వ వాయిదాగా 20 వేల 500 కోట్ల రూపాయలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వారణాసిలో విడుదల చేశారు.

2. దేశంలో 73 ప్రధాన రైల్వే స్టేషన్లలో పండుగ రద్దీ సమయంలో "రద్దీని తగ్గించే నిర్ణయాలు" తీసుకునే అధికారం స్టేషన్ ప్రధానాధికారికి ఉంటుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. జమ్ము కాశ్మీర్ లోని కుల్గాం లో జరుగుతున్న ఎన్కౌంటర్ లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని హతమార్చాయి.
4. లండన్ లోని ఓవల్ లో జరుగుతున్న ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ క్రికెట్ ఐదవ చివరి టెస్ట్ మ్యాచ్ లో ఈ వేళ మూడో రోజున భారత్ తన రెండో ఇన్నింగ్స్ బాటింగ్ ను 2 వికెట్ల నష్టానికి 75 పరుగులతో పునః ప్రారంభిస్తుంది.

---------------------------

**DAY PM-KISAN INSTALLMENT** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు తన పార్లమెంటు నియోజకవర్గం వారణాసి సందర్శిస్తున్నారు. 2 వేల 200 కోట్ల రూపాయలు విలువ చేస్తే అభివృద్ధి ప్రాజెక్టులకు, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఒక బహిరంగ సభను ఉద్దేశించి కూడా ప్రధానమంత్రి మాట్లాడతారు. రైతు సంక్షేమ చర్యలో భాగంగా ప్రధానమంత్రి ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధిలో భాగంగా 20వ వాయిదాగా 20 వేల 500 కోట్ల రూపాయలు ఈరోజు విడుదల చేశారు. దేశంలో తొమ్మిది కోట్ల 70 లక్షల మంది

రైతుల బ్యాంకు ఖాతాల్లోకి ఈ నగదు ప్రత్యక్షంగా జమ అయింది. దీంతో ఇంతవరకు ఈ పథకం కింద మూడు లక్షల 90 వేల కోట్ల రూపాయల మేరకు పంపిణీ చేసినట్లు అయింది.

**SB PM MODI**

వారణాసిలో రోడ్డు కనెక్టివిటీ పెంచేందుకు ప్రధానమంత్రి అనే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వారణాశి-బదోహి రోడ్ మొదలైన వాటిని వెడల్పు చేసేందుకు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు.

**SB PM MODI**

విద్యుత్ మౌలిక సదుపాయాలను పటిష్టం చేసేందుకు ప్రధానమంత్రి స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టు కింద పనులను, 880 కోట్ల రూపాయలతో భూగర్భంలో విద్యుత్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టును కూడా ఆయన ప్రారంభించారు. జల జీవన్ మిషన్ కింద 47 గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలను కూడా ప్రధానమంత్రి అందుబాటులోకి తెచ్చారు.

**SB PM MODI**

వారణాశి నగరంలో 53 స్కూల్ భవంతుల UPGRADATION కార్యక్రమాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నగరంలో విస్తృతంగా భద్రత ఏర్పాట్లు చేశారు.

**NSD**

---------------------

**RS - RAIL**

దేశంలో 73 ప్రధాన రైల్వే స్టేషన్లలో పండుగ రద్దీ సమయంలో "రద్దీని తగ్గించే నిర్ణయాలు" తీసుకునే అధికారం స్టేషన్ ప్రధానాధికారికి ఉంటుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. నిన్న రాజ్యసభలో ఆయన లిఖితపూర్వక సమాధానం చెబుతూ.. రైల్వేలు విస్తృత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్టేషన్ల వెలుపల శాశ్వత హోల్డింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల రద్దీని

తగ్గిస్తున్నాయని చెప్పారు. హోల్డింగ్ ప్రాంతాల కోసం పైలట్ ప్రాజెక్ట్ ఐదు స్టేషన్లలో పురోగతిలో ఉందని ఆయన తెలియజేశారు. భారీ రద్దీ తగ్గింపు కోసం ప్రధాన స్టేషన్లలో సిసిటివి నిఘా, వాకీ-టాకీలు, అనౌన్స్ మెంట్ సిస్టమ్‌లు, వార్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారని కూడా అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**NSD**

---------------------

**VP ELECTION:** ఉపరాష్ట్రపతిగా జగదీప్ ధన్కడ్ రాజీనామాతో కొత్త ఉపరాష్ట్రపతి కోసం జరిగే ఎన్నికకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందుకు సంబంధించి గత నెల 22న హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం ఈ ఎన్నిక అవసరం అయింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ బాధ్యత భారత ఎన్నికల సంఘం వద్ద ఉండగా ఈ ఎన్నికలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల చట్టం, 1952, ఎన్నికల నియమాలు, 1974 ప్రకారం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 9 వ తేదీన 17వ ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేందుకు ఈ ఎన్నిక జరుగుతుంది. ఈ నెల 7 వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, 21 లోపుగా నామినేషన్లు సమర్పించవలసి ఉంటుంది.

**NSD**

---------------------

**encounter**

జమ్మూ కాశ్మీర్లో కుల్గాం జిల్లాలోని అఖల్ దేవస్థానం ప్రాంతంలో జరుగుతున్న ఎన్కౌంటర్లో భద్రత దళాలు ఈ ఉదయం ఒక ఉగ్రవాదిని హతమార్చాయి. నిన్న సాయంత్రం ఈ ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు ప్రత్యేక సమాచారం అందుకున్న సైన్యం జమ్మూ కాశ్మీర్ పోలీసులు సిఆర్పిఎఫ్ కి చెందిన సంయుక్త దళాలు గాలింపు ప్రారంభించగా ఉగ్రవాదులు వారిపై కల్పన జరిపారు రాత్రంతా కూడా ఎదురు కాల్పులు కొనసాగాయి.

**NSD**

--------------------

**IMD-WEATHER:** అస్సాం మేఘాలయ పశ్చిమ బెంగాల్ సిక్కిం లో ఈరోజు అక్కడక్కడ అతిబరి వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ జారీ చేసింది అరుణాచల్ ప్రదేశ్ బీహార్ లో కూడా అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయి. చత్తీస్గడ్ హర్యానా చండీగఢ్ ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్ ఝార్ఖండ్ కేరళ మాహే నాగాలాండ్ మణిపూర్ మిజోరాం త్రిపుర తమిళనాడు పుదుచ్చేరి ఉత్తర ప్రదేశ్ ఉత్తరఖండ్లో కూడా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి.

**NSD**

--------------------

**J&K – LANDSLIDE:** జమ్మూ కాశ్మీర్లో రియాసి జిల్లాలో ఒక సబ్ డివిజనల్ మ్యాజిస్ట్రేట్ ఆయన కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనంపై ఒక బండరాయి దొర్లి పడండంతో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆయన కుమారుడు అక్కడికక్కడే మరణించారు ఆయన భార్య మరో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు గురువారం రాత్రి రాజేందర్ సింగ్ రాణా అనే ఈ అధికారి తన స్వగ్రామానికి వెళుతుండగా ఈ సంఘటన జరిగింది.

**NSD**

--------------------

**RANADHEER JAISHWAL**

భారత్ రక్షణ అవసరాలు దేశ జాతీయ భద్రత ప్రాతిపదికన మాత్రమే నిర్ణయిస్తామని వ్యూహాత్మకంగా అంచనా వేసి రక్షణ అవసరాలను నిర్ధారిస్తామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది న్యూఢిల్లీలో నిన్న సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణదీప్ జైస్వాల్ రక్షణ కొనుగోలుకు సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు ఇంధనం కొనుగోళ్ల విషయంలో మార్కెట్లో ఉన్న

పరిస్థితులు అంచనా వేస్తామని భౌగోళికంగా ఉన్న పరిస్థితులను మూల్యాంకనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

**NSD**

---------------------

**MAHA-DAHI HANDI FESTIVAL:** గోకులాష్టమి సందర్భంగా జరగనున్న దహి హండి ఉత్సవంలో పాల్గొనే లక్షా 50 వేల గోవిందులకు మహారాష్ట్ర ప్రభుత్వం బీమా కవరేజీని ప్రకటించింది. వారి జీవిత భద్రత కోసం ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ప్రతి వ్యక్తికి 75 రూపాయల చొప్పున బీమా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. ఉట్టి కొట్టేటప్పుడు ఏర్పడే మానవ పిరమిడ్‌ల సమయంలో తరచుగా గాయాల పాలయ్యే గోవిందుల కోసం ఈ బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

**NSD**

---------------------

**INDIA- TARIFF:** ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ సుంకాల ఒత్తిళ్లను తట్టుకుని దృఢంగా నిలబడగలదని, దీర్ఘకాలిక ప్రయోజనాలను కాపాడుకునే విధానాలను అవలంభించే విశ్వాసం కలిగి ఉందని అమెరికా మాజీ అధికారి ఒకరు చెప్పారు. వ్యూహాత్మక, అంతర్జాతీయ అధ్యయనాల కేంద్రంలో సీనియర్ అసోసియేట్, మాజీ అమెరికా వాణిజ్య సహాయ కార్యదర్శి రేమండ్ వికరీ UKతో గల భారత వాణిజ్య ఒప్పందం ఈ స్థిరత్వాన్ని కల్పిస్తుందని, సుంకాలను తగ్గిస్తుందని, ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల అవసరాలను తీరుస్తుందని అన్నారు.

**NSD**

--------------------

Prime Minister Narendra Modi has released the 20th instalment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme from his parliamentary constituency, Varanasi in Uttar Pradesh. In this instalment, 20,500 crore rupees have been disbursed to over nine crore seventy lakh farmers.

We now go live to Prime Minister's address in Varanasi where he laid the foundation stone and inaugurated development works.

**(LIVE-PM)**

**<><><>**

Railways Minister Ashwini Vaishnaw has informed that 73 major stations facing rush situations will have a Station Director empowered to take “on-the-spot decongesting decisions ”during the festive rush. Mr. Vaishnaw stated this in a written reply in the Rajya Sabha yesterday. He said Railways will enhance crowd management with wider Foot Over Bridges and creation of Permanent Holding Areas outside the stations. He informed that the pilot project for Holding Areas is in progress at five stations.

**<><><>**

In Jammu and Kashmir, a terrorist has been killed in an ongoing encounter with security forces in the Akhal Devsar area of Kulgam district this morning. The encounter began last evening after specific information about the presence of terrorists in the area. The joint operation was launched by the Army, J&K Police, and the CRPF. Intermittent and intense firefight continued through the night.

**<><><>**

In Jammu and Kashmir, a Sub-Divisional Magistrate and his son were killed, while his wife and two others were wounded, when a boulder hit the vehicle they were travelling in in Reasi district. Police said, the incident occurred Thursday night in the Salukh Ikhter Nallah area when Rajinder Singh Rana was on his way to his native village, Pattian, from Dharmari, with his family.

**<><><>**

The India Meteorological Department (IMD) has issued a red alert for extremely heavy rainfall at isolated places over Assam, Meghalaya, West

Bengal, and Sikkim today. It has also predicted very heavy rainfall at isolated places over Arunachal Pradesh and Bihar. Heavy rainfall is likely over Chhattisgarh, Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, Jharkhand, Kerala, Mahe, Nagaland, Manipur, Mizoram, Tripura, Tamil Nadu, Puducherry, Karaikal, Uttar Pradesh, and Uttarakhand for the next two days.

**MAHA-DAHI HANDI FESTIVAL**

The Maharashtra government has announced insurance coverage for one lakh 50 thousand Govindas participating in the upcoming Dahi Handi festival during Gokulashtami. To ensure their safety, the government will bear the insurance cost through the Oriental Insurance Company at a rate of 75 rupees per participant. The policy aims to support Govindas who often suffer injuries while forming human pyramids. An amount of one crore 12 lakh rupees will be allocated from the Sports Development Fund for this purpose. The scheme will be implemented in coordination with the Maharashtra State Dahi Handi Govinda Association and the Sports and Youth Services Department.

**INDIA- TARIFF**

A former US official says that India’s position as the world’s fastest-growing economy gives it the confidence to stand firm against tariff pressures and adopt policies that protect its long-term interests. Raymond Vickery, Senior Associate at the Centre for Strategic and International Studies and former US Assistant Secretary of Commerce pointed out that India’s trade deal with the UK serves as a good example, as it offers stability, lowers tariffs, and addresses the needs of both economies. Speaking to a news agency on the impact of US President Donald Trump’s proposed tariff measures, he said, unpredictable nature of Trump’s trade policies makes long-term planning difficult. Vickery added that Trump’s stance towards India reflects a lack of appreciation for its economic potential and a short-sighted view that fails to recognise the benefits of a medium or long-term partnership. Highlighting India’s strengths, Vickery noted that the country boasts some of the best technical talent in the world and has a vast consumer market that is still developing. He praised the Prime Minister Narendra Modi government’s emphasis on national interest, but cautioned that true prosperity will come from competing globally. He said, India has moved far beyond the license raj mentality of the past and

now has the capacity to be a global economic leader.

The External Affairs Ministry has said the sourcing of India's defence requirements is determined solely by country's national security imperatives and strategic assessments. The Ministry's spokesperson Randhir Jaiswal said this while briefing media in New Delhi last evening in reply to a query on defense procurements. On energy sourcing, the spokesperson asserted that New Delhi is guided by what is on offer in the markets, and by the prevailing global circumstances.